కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## యువతకు విద్య, క్రీడలు రెండు నేత్రాల్లాంటివి..

- మేము కూడా క్రీడా ప్రేమికులమే..
- క్రికెట్ అంటే మాకు కూడా ఎంతో అభిమానం
- ఎస్ బీ ఐ బ్యాంకు ప్రతినిధులు



3

# పేద విద్యార్థులకు 'మలబార్' నగదు ప్రోత్సాహం...




- 47 మంది విద్యార్థులకు రూ. 3.80 లక్షలు పంపిణీ
- సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలి..
- ఇతరులకు తోడ్పాటు అందించాలి .....
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- బాగా చదివి సామర్థ్యం నిరూపించుకోవాలి
- మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థకు ప్రత్యేక అభినందనలు
- విద్య ఆడపిల్లలకు అస్తిత్వం అందిస్తుంది
- మలబార్ చారిటీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ స్థానిక శాంతినగర్ ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 47 మంది ప్రభుత్వ విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఉన్నత చదువులకోసం మలబార్ గోల్డ్ చారిటబుల్ సంస్థ వారు నగదు ప్రోత్సాహంగా 3 లక్షల 80 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు చాలా కష్టపడి పిల్లలను ఉన్నత చదువులు మిగతా 2లో..

## కుంభమేళాలో ఎంపీ వద్దిరాజు దంపతులు



2

## కొత్తగూడెం నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



4



## కుంభమేళాలో ఎంపీ వద్దిరాజు దంపతులు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు మహా కుంభమేళ సందర్భంగా ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమంలో పుణ్యస్నానమాచరించారు. మహా కుంభమేళ 144 సంవత్సరాలకొకసారి జరుగుతుందన్న విషయం తెలిసిందే. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగరాజ్ (అలహాబాద్)వద్ద గంగా, యమున, సరస్వతి (అంతర్వాహిని)నదులు కలవడాన్ని త్రివేణి సంగమం అంటారు. మహా కుంభమేళ సందర్భంగా ఈ సంగమంలో స్నానం చేయడం పరమ పవిత్రమైనదని, పూర్వజన్మ సుకృతమని భావిస్తారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మి దంపతులు గురువారం భక్తి ప్రపత్తులతో పుణ్య స్నానమాచరించి గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ సమర్పించారు.

# పేద విద్యార్థులకు 'మలబార్' నగదు ప్రోత్సాహం...

(మొదటిపేజీ తరువాయి..)

చదివిస్తున్నారని, ఇందులో కొందరు ఆర్థికంగా స్థిరంగా ఉంటారని, కొందరు పేదరికం లో ఉంటారని, వారిని చూసి స్ఫూర్తి పొంది సమాజంలో అగ్రస్థాయికి చేరుకునేందుకు బాగా చదువుకోవాలని అన్నారు. మన పుట్టుక, కులం, మతం, ప్రాంతం, చుట్టూ పరిస్థితులు మన చేతిలో ఉండవని, అందుబాటులో ఉన్న విద్యను మనం వినియోగించుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చదువు వల్ల సమాజంలో మనకు గౌరవం లభిస్తుందని, ముఖ్యంగా ఆడపిల్లలకు విద్య అస్తిత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పూర్వీకులకు దొరకని అవకాశం మనకు లభించిందని, మనకు అందిన ఈ అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ చేజార్చుకోవద్దని అన్నారు. మనం ఇతరుల కంటే ఎప్పుడు ఒక అడుగు ముందు ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మరో నలుగురికి సహాయం చేసి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల విద్యకు ఇబ్బందులు కలగకుండా, సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలనే మంచి సంకల్పంతో మలబార్ గోల్డ్ సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే 47 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన 3 లక్షల 80 వేల రూపాయలను అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. మలబార్ సంస్థ సొంత ప్రాంతమైన కాలికట్ నుంచే తన భార్య కూడా వచ్చిందని , ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో అదే విధంగా మనమంతా ఇతరులతో కలిసి ఎదగాలని, ఎవరిని చిన్న చూపు చూడవద్దని కలెక్టర్ పిల్లలకు సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది







నిరుత్సాహ పరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు పవన్, భరత్ కుమార్, రాణి, శ్రీనివాస్, కిరణ్, మలబార్ సంస్థ జిల్లా హెడ్ విష్ణు, మేనేజర్ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథ పాలెం మండలం జింకలగూడెంలో జరిగిన ఓ వివాహ వేడుకకు, వైరా వాసవి కళ్యాణ మండపంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

# మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు...

- **జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్**
- **ఖమ్మం జిల్లాలో 32, 105 ఎకరాల్లో మామిడి సాగు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలో మామిడి సాగును 32,105 ఎకరాలలో సాగుచేస్తున్నారు. మామిడి పండ్లలో విలువైన పోషకాలతో పాటు ఖనిజ లవణాలు, విటమిన్లు, పీచు పదార్థం కలదు. తద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి కరోనా తో పాటు ఇతర వ్యాధులను వినియోగదారుల శరీరం తట్టుకుంటాయి. ప్రస్తుతం మామిడి పూత నుండి పిందె దశలో ఉన్నది. ఈ సమయములో ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాల్సినదిగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్ తెలిపారు. కామేపల్లి మండలం లోని గోవింద్రాల గ్రామంలో మామిడి తోటల పరిశీలించి ఈ క్రింది సూచనలు తెలిపారు. పూత నుండి పిందె కట్టే దశలో ఉన్నటువంటి తోటలలో నీటి యాజమాన్యం చాలా కీలకం నీటిని తక్కువ మోతాదులో ఇవ్వాలి ఎక్కువ ఇచ్చినట్లయితే తామర పురుగు తేనెమంచు పురుగు బూడిద రోగం సమస్యలు పెరుగుతాయి. 2. కావున 8-15 రోజుల వ్యవధిలలో భూములను పట్టి ఇచ్చుకోవాలి. భూమిలో తేమ ఎక్కువ ఉన్నప్పుడు మామిడి తోటలో గడ్డి దోమ ఎక్కువగా ఉంటుంది దీనివలన ఎలాంటి హాని లేదు.
ఈ సమయంలో ప్రధానంగా నాలుగు రకాల సమస్యలు ఉంటాయి a) నిక్కుడు పురుగు ( సెమీ లూపర్). b) తేనె మంచు పురుగు c) తామర d) బూడిద రోగం మరియు పక్షి కన్ను తెగులు. 5. వీటి నివారణకు 500 లీటర్ల నీటిలో ఇమిడక్లోప్రిడ్ం ఫిప్రోనేల్ (పోలీసు etc) ఏ100 గ్రాములుంఏమమెక్టింన్ బెంజోయేట్ ఏ250 గ్రాములుంమారినోఏ1 లీటరుం బొరన్20ఏ500 గ్రాములుంహెక్సకోణాజోలుఏ1 లీటరు. కలిపి





చెట్టు అంతా తడిచే విధంగా ఒక్క పిచికారి చేసుకున్నట్లయితే అన్ని రకాల తెగుళ్లు మరియు పురుగుల బెడద తగ్గుతుంది దీనితోపాటు మంచి పిందకట్టు కూడా ఉంటుంది.

**పిందెలు రాలకుండా నీటి తడులు**

మామిడిలో ఏర్పడిన పిందెలు రాలిపోవడం పెద్ద సమస్య. నీటి ఎద్దడి, హార్మోనులు మరియు పోషక లోపాలవల్ల ఇలా జరుగుతాయి. పిందెలు ఏర్పడే దశలో మరియు తిరిగి 15-20 రోజుల వ్యవధిలో నీటి అవకాశమున్న చోట్ల చెట్లకు 2-3 నీటి తడులివ్వడం మంచి ఫలితాలిస్తాయి. దీనివలన పిందెలు రాలడం తగ్గడమే కాకుండా కాయలు పెద్ద సైజులో నాణ్యంగా ఉంటాయి. కాయలకు మంచి ధర వస్తుంది. నీటి సౌకర్యం లేనిచోట చెట్లకు నీటిని ట్యాంకర్లతో తోలినా ఖర్చుకు మించి ఆదాయం వస్తుంది. మామిడిలో పిందెలు ఏర్పడి పేరిగే దశలో చెట్ల సైజును బట్టి 500-100 గ్రా. యూరియా, 500-1000 గ్రా. పోటాష్ ఎరువులను 2 కిలోలవేపపిండితో కలిపి ప్రతి చెట్టుకూ వేసుకోవడం వలన కాయలు పెదసైజులో వచ్చి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయి. సిఫార్సు చేసిన మందులను సిఫార్సు చేసిన మోతాదులోనే వాడాలి. ఉపయోగించే మందులను కూడా అధికారులు లేదా నిపుణులు సిఫార్సు మేరకు మందులను అడిగి తీసుకోవాలి. అవసరమైతే సంబంధిత అధికారులను మరోసారి సంప్రదించి వారి సలహా మేరకు మందులను మార్చుకోవాలి. ఈ క్షేత్ర పర్యటనలో ఉద్యాన అధికారి వేణు, వ్యవసాయ విస్తాడని అధికారి ఇతర రైతులు పాల్గొన్నారు.


# కౌలు రైతు ఎల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- ప్రభుత్వం బాధిత కుటుంబానికి 5 లక్షల పరిహారం అందించాలి..
- తెలంగాణ రైతు సంఘం డిమాండ్



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

మండల పరిధిలో లచ్చగూడెం గ్రామంలో నెరుసుల ఎల్లయ్య(55) కౌలు రైతు తాను సాగుచేసిన వరి పంట సాగు నీరు అందక ఎండిపోవడం తో వరి పొలం లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న నిరుపేద రైతు కుటుంబాన్ని కుంట కూడా స్వంత భూమి లేకపోవడం తో రైతు భీమా కూడా వర్తించే అవకాశం లేదని ప్రభుత్వం ఆదుకోవాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలో లచ్చగూడెం గ్రామంలో మంగళవారం పంట పొలం లో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు ఎల్లయ్య కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకత్వం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ , రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం బాధిత కుటుంబానికి 5 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నెరుసుల ఎల్లయ్య భార్య, ఇద్దరు ఆడపిల్లలు వారి కుటుంబాన్ని పోషించుకునేలా ఆర్థిక సహాయాన్ని ఇచ్చి వారి ఆదుకోవాలని కోరారు. కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం కౌలుకు తీసుకున్న పొలం వరి సాగు చేశాడని దానికి సరిగా నీళ్లు అందకపోవడంతో వరి పొలం అంతా ఎండిపోతుందని పొలం పక్కన ఉన్న వాగ్ ఎప్పుడు కూడా నిండుకుండలా ఉండేదని,ఈ



సంవత్సరం అది పూర్తిస్థాయిలో ఎండిపోయిందని వరి పండించడానికి నీళ్లు లేక బావులున్న రైతులు మోటార్లతో పంటను కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో ఎల్లయ్యకు మాత్రం ఒకపక్క మోటార్ వేసుకునేందుకు డబ్బులు లేక పక్కన ఉన్న వాగుపై ఆధారపడి వరి పంట సాగు చేసాడని తెలిపారు. దీంతో ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో నీళ్లు అడుగంటడంతో వరి పొలం పూర్తిగా ఎండిపోయిందని దీంతో మనస్థాపం చెంది అధిక పెట్టుబడును పెట్టి అప్పుల పాలవడంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఒత్తిడి కి గురై పురుగుల మందు తాగినట్లు తెలిపారు. కనీసం నివాస గృహం లేని పరిస్థితి ఉందన్నారు , భార్య , ఇద్దరు కుమార్తెలు ఎల్లయ్య పై ఆధారపడి జీవిస్తున్నారు అని ఐదు లక్షలు పరిహారం అందించాలి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు చింతకాని సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు రైతు సంఘం నాయకులు నన్నక కృష్ణమూర్తి లచ్చగూడెం సిపిఎం శాఖ కార్యదర్శి కోటేశ్వరరావు మేకపోతుల శ్రీనివాస రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు

- ఫిబ్రవరి 22నుండి మార్చి1 వరకూ పోటీలు
- ముఖ్య అతిథులుగా రానున్న జిల్లా ఉన్నతాధికారులు
- చీఫ్ రిఫరీగా రానున్న ప్రవీణ్ నాయక్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం గుమ్మంలో మొట్టమొదటిసారిగా జాతిస్థాయి టెన్నిస్ క్రీడా పోటీలకు రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 22వ తారీకు నుంచి మార్చి ఒకటి వరకు జరగనున్న నేషనల్ టెన్నిస్ పోటీల్లో భాగంగా చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ జాతిస్థాయి టెన్నిస్ పోటీలకు ఖమ్మం వేదికైంది. ఈ మేరకు ఖమ్మం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చల్లపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి తుంబూరు సునీల్ రెడ్డి తదితరులు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 22వ తేదీన ప్రారంభం కానున్న టెన్నిస్ పోటీలు మార్చి 1వ తేదీ వరకు జరుగుతాయని వారు తెలిపారు. నగదు బహుమతిగా విజేతకు రెండున్నర లక్షల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఇప్పటివరకు జాతీయ స్థాయిలో 145 ఎంట్రీలు వచ్చాయని వారు తెలిపారు. క్రీడాకారులకు అన్ని రకాల వసతులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరి తెలిపారు.

# యువతకు విద్య, క్రీడలు రెండు నేత్రాల్లాంటివి..

- ప్రేము కూడా క్రీడా ప్రేమికులమే..
- క్రికెట్ అంటే మాకు కూడా ఎంతో అభిమానం
- ఎస్ బి ఐ బ్యాంకు ప్రతినిధులు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

యువతకు అటు విద్య, ఇటు క్రీడలు ఎంతో అవసరమని అవి రెండు వారికి రెండు నేత్రాలు లాంటివని
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ లింగుస్వామి, ఎస్ బి ఐ బ్యాంకు జెడ్పీ బ్రాంచ్ మేనేజర్ ఇబ్రహీం, రవీందర్ లు అన్నారు.. గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ మెమోరియల్ టోర్నమె%శీ%ట్ 17 వ ట్రోఫీ పేరుతో కొనసాగుతున్న సీనియర్ క్రికెట్ క్రీడాకారుల మ్యాచ్ ను వారుప్రారంభించిమాట్లాడారు.. ప్రస్తుత గ్రామీణ క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దబడాలని వారు ఆకాంక్షించారు..భవిష్యత్ లో మన దేశం తరఫున కూడా ఆడే విధంగా యువత కృషి చేయాలని వారు అభిలషించారు... ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము చదువుకునే రోజుల్లో నుంచి నేటి వరకు తాము కూడా క్రీడా ప్రేమికులమేనని, యువత క్రికెట్, ఇతర జాతీయ స్థాయి క్రీడలలో చురుకుగా పాల్గొంటేనే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చు అని వారు



ఉద్బోధించారు. క్రీడాస్ఫూర్తితో ఆడుతూ.. పలువురికి ఆదర్శంగా నిలవాలని కోరారు..ఖమ్మం అర్బన్, వర్సెస్ వైరా, కల్లూరు, వర్సెస్ ముదిగొండ,, సత్తుపల్లి వర్సెస్ మణుగూరు జట్ల మ్యాచ్ లను వారు ప్రారంభించి క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని ని%శీ%పారు. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు, పుష్పగుచ్ఛ%శీ% అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీని అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు.. తెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్, ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో క్రీడాకారులు, యువ అ%శీ%పైర్లు తదితరులు పాల్గొన్నారు.
సెమిఫైనల్ కు చేరిన కల్లూరు, మణుగూరు జట్లు.. హైలైట్స్.:: మూడు మ్యాచ్ లలో మణుగూరు జట్టు బౌలర్ దివ్యాంగుడు లాలయ్య తన క్రీడా ప్రతిభను కనబరిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

# తోటి ఫోటోగ్రాఫర్ మిత్రుడికి ఆర్థిక సాయం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరం లో గల జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న తోటి ఫోటోగ్రాఫర్ కోలా రామారావు కు ఆర్థిక సాయం అందజేసిన తోటి ఫోటోగ్రాఫర్ సుమారు 43 వేల రూపాయలు ఆరోగ్య ఖర్చులు నిమిత్తమై ఖమ్మం టౌన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అందరూ కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మరగాని వెంకట్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ మిత్రులు లకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన యూనియన్ అండగా ఉంటుందని సభ్యుల సహకారంతో సహాయ సహకార అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిరుడు తిరుపతిరావు, కమటం రఘు, కె ఎస్ బాబా, రంజిత్, లాస్య అంజి, తోటి ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన





**కొత్తగూడెం, కెరటం న్యూస్**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజక వర్గంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తగూడెం శ్రీ ఇంక్లెన్ లో ఈ నెల 23న జరగనున్న ఓ వివాహ వేడుకకు, లక్ష్మీదేవిపల్లిలో ఈ నెల 23న జరగనున్న ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా పాల్వంచలో ఇటీవల నూకల రంగారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని, కేసుపాక ప్రసాద్ చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తాం

- **జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్**
- **పెండింగ్‌లో ఉన్న సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు**
- **అటవీ మంటల నియంత్రణకు రైతులు సహకరించాలి**
- **ఉపాధి హామీ క్రింద పి.టి, ఫార్మ్ పౌండ్ నిర్మాణానికి ప్రతిపాదన**





**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తెలిపారు. గురువారం జిల్లా అటవీ అధికారి సింగరేణి మండలం తౌసీబుడు గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ సంబంధిత సమస్యలు, అటవీ హక్కుల గుర్తింపు, రహదారి కనెక్టివిటీపై నిర్వహించిన బహిరంగ గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు. అటవీ భూముల ఆక్రమణలకు సంబంధించి వివాదాలు, ఆందోళనలు, వ్యవసాయ క్షేత్రాలకు, మార్కెట్ కు మెరుగైన రోడ్డు కనెక్టివిటీ ఆవశ్యకత, ఆహారం, నీటి కోసం వ్యవసాయ భూముల వైపు వస్తున్న వన్య ప్రాణులకు సంబంధించిన సమస్యలు, కోతుల బెడదపై రైతులు సమస్యలను లేవనెత్తారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సిదార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, అడవుల్లో మంటలు చెలరేగడం, అటవీ ప్రాంతంలో పండ్ల చెట్లు తగ్గిపోవడంతో కోతులు వ్యవసాయ భూమి వైపు వస్తున్నాయని, రైతుల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. పెండింగ్లో ఉన్న సరిహద్దు వివాదాలను, రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు సంబంధిత శాఖల సమావేశంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కందకం తవ్వి అటవీ, ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూములకు స్పష్టంగా సరిహద్దు ఏర్పాటు చేస్తామని, వన్య ప్రాణులను అడవికి పరిమితం చేసేందుకు పండ్ల చెట్లను, గచ్చకాయను నాటడం జరుగుతుందని, ట్రెంచ్ ఎస్ఎంసి కొలతగా కూడా పని చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ క్రింద పి.టి, ఫార్మ్ పౌండ్ నిర్మాణానికి ప్రతిపాదించాలని, అటవీ మంటలను ఆపడానికి సమాచార నెట్వర్క్ నిర్మిస్తున్నామని, దీనికి రైతులు సహకరించాలని జిల్లా అటవీ అధికారి కోరారు. టి.జి.ఎఫ్.డి.సి. నిధుల క్రింద మొబైల్ హాస్పిటల్ ప్రతిపాదిస్తున్నామని ఆయన తెలిపారు. అడవిలో మైదాన ప్రాంతంలో మంకీ కోర్ట్ ప్లాంటేషన్ చేస్తామని, రైతులకు సౌర శక్తితో నడిచే బోర్ వెల్ లను అందించడానికి ఐటిడిఏ మద్దతు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశం ద్వారా ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకోవడానికి, అటవీ అధికారులపై స్థానిక సమాజం నమ్మకం పెంచుకోవడానికి వీలు కల్పించిందని, రైతుల జీవనోపాధికి భరోసా నిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి రైతులు తమ సహకారం అందించాలని జిల్లా అటవీ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డివో మంజుల, అటవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవలల్ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలి





- **సేవల సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం అర్బన్ మండలం ఖానాపురం యుపిఎస్ కాలనీ సేవలాల్ మహారాజ్ ఆలయంలో సేవల సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో సేవలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . సేవలాల్ మహారాజు స్ఫూర్తి తో యువత ముందుకు నడవాలని, చెడు అలవాట్లు విడిచి మంచి మార్గంలో నడవాలని తోటి వారితో ప్రేమను రాగాలతో ఉంటూ పెద్దలను గౌరవిస్తూ యువత జీవించాలని . స్థిర నివాసం లేని బంజారాలకు తండలు ఎలా ఏర్పాటు చేసుకోవాలో సమస్యలు వస్తే ఎలా పరిష్కరించుకోవాలో దారి చూపించిన మహనీయుడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రవి కిరణ్ మరియు ఆర్ఐ , నాలుగోవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్కు నాయక్ , తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ , కొట్టే సుధాకర్ , సేవలల్ సేన జిల్లా నాయకులు రాజ్ కుమార్ , మణికంఠ , కార్పొరేటర్ జ్యోతి రెడ్డి , భారతి చంద్రయ్య , కోలేటి రాధాకృష్ణ , వినోద్ బాబు , సురేష్ , చంద్ర , అంజయ్య , రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా నిర్వహించాలి

- **జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఈ నెల 27న చేపట్టే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను నిబంధనలు పాటిస్తూ సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, మైక్రో అబ్జర్వర్లు, ఓపీఓ లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డి.ఆర్.ఓ. పద్మశ్రీ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఎన్నికలు నిర్వహించుటకు సమాయత్తం కావాలని, ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణ లో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని, మనకు మొత్తం తెలుసు అనుకొని నిర్లక్ష్యం వహిస్తే తప్పులు జరుగుతాయని అన్నారు. మాస్టర్ ట్రైనర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవిలు పోలింగ్ నిర్వహణపై, బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. పోలింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఖాళీగా ఉన్న





బ్యాలెట్ బాక్స్‌ను ఏజెంట్లకు చూపించి, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేసి, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు కనపడే విధంగా పేపర్ అతికించాలని సూచించారు. పోలింగ్ కు ఒక రోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తో పాటు సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి చెక్ లిస్ట్ ప్రకారం ఒకటికి రెండుసార్లు సరి చూసుకుని పోలింగ్ సామాగ్రి తీసుకొని వెళ్ళాలని సూచించారు.

ఓటర్ సీక్రేసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేయాలని, సాయంత్రం నాలుగు గంటల వరకు లైన్ లో ఉన్న ఓటర్ లకు స్లిప్పులు ఇచ్చి ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ ల ప్రిపరేషన్, స్టాట్యూటరీ, అన్ స్టాట్యూటరీ సామాగ్రి, ఎన్నికల సంబంధ నివేదికల పూరింపు, డైరీ నమోదు లపై అధికారులకు అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్స్ సీలింగ్ పై హ్యాండ్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు..

- **రూ., 2,10,000/- జరిమానా**

**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్**

ఇంటి బయట ఆడుకుంటున్న పన్నెండు ఏళ్ల బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితులకు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి కె. ఉమాదేవి గురువారం తీర్పు వెల్లడించారని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2021 ఫిబ్రవరి 7 న ఇంటి బయట ఆడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు మాయమాటలతో బలవంతంగా మోటార్ సైకిల్ పై తీసుకెళ్లి నగర శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్‌లో Cr. No. 70/2021.SC.POCSO



.198/2021.U/S 376AB,366,294(b),323,506,109 IPC & Sec.4, 17 of POSCO యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు ఈ కేసు విచారించిన జడ్జి .. బాలిక కిడ్నాప్ లైంగికదాడికి పాల్పడిన A1 నిందుతుడు కాలేపల్లి సంపత్ 25 సం,, (ఆటో డ్రైవర్, రమణగుట్ట ఖమ్మం) సహకారించిన A2 నిందుతుడు పసుపుల నవీన్ 25 సం,, (పెయింటర్, మంచికంటి నగర్, ఖమ్మం ) లకు జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రెండు లక్షల పది వేల రూపాయలు జరిమానాలు విధించారని తెలిపారు. ఈ సందర్భంగా కీలకమైన కేసులోని నిందుతులు నేరం నుండి తప్పించుకోకుండా ప్రాసిక్యూషన్ తరపున వాదించి నిందుతులకు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ఏ.శంకర్, ఇన్స్పెక్టర్ వెంకన్న బాబు, (ప్రస్తుతం డిఎస్పీ ఇంటిలిజెన్స్) ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్, ఉమారాణీ భరోసా సెంటర్ లీగల్ ఆఫీసర్ కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రావు, నాగేశ్వరరావు, ఎం డి అయూబ్ హెూంగార్డ్ ఉమారాణీ భరోసా సెంటర్ లీగల్ ఆఫీసర్ సహకారం అందించారు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు నమ్మకండి: సూరంశెట్టి కిషోర్

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ దెందుకూరు గ్రామానికి చెందిన కనకపుడి కరుణమ్మ స్థల వివాదాన్ని సిపిఎం పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేసి సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. సిపిఎం నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరో చెప్పింది విని మల్లు నందిని విక్రమార్క గారిపై అసత్య ప్రచారాన్ని చేయటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఆ స్థల వివాదం గురించి కాంగ్రెస్ పార్టీకి కానీ, మల్లు నందిని విక్రమార్క గారికి గాని తెలియదు. ఈ మధ్యకాలంలో కొంతమంది సోషల్ మీడియా విలేకరులు, ఇతర పార్టీ నాయకులు నందిని విక్రమార్క గారి పేరు చెప్పి పబ్బం గడుపుతున్నారు.



దీనిని కొంతమంది సోషల్ మీడియా మిత్రులు కూడా అత్యుత్సాహంతో వాస్తవాలు తెలుసుకోకుండా ప్రచురి స్తున్నారు. మీడియా మిత్రులు సమస్యని అర్థం చేసుకొని వాస్తవాలు తెలుసుకొని రాసి మీడియా విలువలు కాపాడండి. ఎవరో చెప్పారని అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించవలసి ఉంటుంది. ప్రజా ప్రతినిధులపై పార్టీ నాయకులపై వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి అంతేకానీ వారిని, వారి కుటుంబ సభ్యులను విమర్శిస్తూ వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోవటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదు అని అన్నారు. ఈ సమావేశంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పత్తెపరపు సంగయ్య, బొమ్మకంటి హరిబాబు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆదిమూలం శ్రీనివాసరావు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, మోదుగు బాబు మొదలగు వారు పాల్గొన్నారు.